


కర్నూలు । నంద్యాల
వార్త
21 మే, 2023 ఆదివారం పేజీలు 4


- వివిధ పన్నులతో ప్రజల పై భారం మోపుతున్న వైసీపీ ప్రభుత్వం
- మద్యపాన నిషేధం చేస్తామని మహిళలను మోసం చేసిన జగన్
- లక్ష రూపాయల చెప్పులు ధరించేవాడు,ఐదు ప్యాలెస్‌లు,సొంత సిమెంట్ ఫ్యాక్టరీ,పత్రిక,టీవీ ఛానల్ నడుపుతున్నవాడు పేదవాడా..
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్





# పథకాల పేరుతో ప్రజలను దగా..



**బనగానపల్లె రూరల్, మే 20,ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాల పేరుతో ప్రజల బ్యాంకు ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తున్నామని చెబుతూనే వివిధ రూపాల్లో పన్నులు పెంచి పేద,మధ్య తరగతి ప్రజల జేబులను గుల్లా చేస్తూ ప్రజలను దగా చేస్తున్నాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు.మండలంలోని కైప గ్రామ శివార్లలోని విడిది కేంద్రం నుంచి యువగళం పాదయాత్రను శనివారం సాయంత్రం 4గంటలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి,టీడీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు.అనంతరం పట్టణంలోని జీఎం టాకీస్ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దశలవారిగా మద్య నిషేధం చేస్తామని హామీ ఇచ్చారని దానిని తుంగలో తొక్కి మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని చూపి బ్యాంకుల్లో బేవరేజ్ కార్పొరేషన్ ద్వారా అప్పలు తీసుకుని మద్యనిషేదం చేయడంలేదని చెప్పకనే చెప్పారు.గత ప్రభుత్వంలో మాదిరి కాకుండా జగన్ తన సొంత అనుయాయుల ఆధ్వర్యంలో నడిచే నాసిరకంగా మద్యం బ్రాండ్లను విక్రయిస్తున్నారని ఈ మద్యం తాగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన విమర్శించారు.గత ప్రభుత్వంలో కంటే ఈ వైసీపీ ప్రభుత్వంలో మద్యం ధరలను విపరీతంగా పెంచారన్నారు.సీఎం జగన్ తాను పేదవాడినని అంటున్నారని లక్ష రూపాయల ఖరీదు చేసే చెప్పలు ధరించేవాడు పేదవాడా,సొంత సిమెంట్ ఫ్యాక్టరీ,పత్రిక,టీవీ ఛానల్ కలిగి ఉన్నవాడు,రోజు వెయ్యి రూపాయల ఖరీదుచేసి మంచినీటిని తాగేవాడు,బెంగుళూరులో ప్యాలెస్,హైదరాబాద్‌లో ప్యాలెస్,తాడేపల్లెలో ప్యాలెస్,ఇడుపులపాయలో ప్యాలెస్‌లతోపాటు ఇప్పుడు విశాఖపట్నంలో ప్యాలెస్ కడుతున్నవారు పేదవాడు ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు.


• వివరాలు 2లో





## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు
# పకడ్బందీగా నిర్వహించండి



**కర్నూలు, మే 20, ప్రభాతవార్త :** జిల్లా లో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ నెల 24 నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన సంబంధిత అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషల్ విద్యార్థులకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా ఈ నెల 24 నుండి జూన్ 1 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 53 సెంటర్లలో 16,865 మంది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు,8694 మంది రెండవ సంవత్సరం పరీక్షలకు మొత్తం 25559 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఇందులో 23492 మంది జనరల్, 2,067 మంది ఒకేషనల్ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రెండు సెషన్ లలో ఉ.9.00 గం. ల నుండి మ 12.00 గం.ల వరకు మొదటి సంవత్సరం, మ.2.30 గం.ల నుండి సా.5.30 ల వరకు రెండవ సంవత్సరం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణ లో భాగంగా సంబంధిత అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సెల్ ఫోన్స్ ను భద్రపరుచుకోవడానికి క్లోక్ రూమ్ ను కూడా ఎర్పాటు చేయాలని, జెడ్పి సీఈఓ, డిఇఓ పరీక్షల కంటే ముందే పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి అన్ని వసతులు ఉన్నాయా లేవా అని పరిశీలించాలన్నారు. రెవిన్యూ అధికారులు ఫ్లైయింగ్ స్క్వాడ్ ల ఏర్పాటు, పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, జిరాక్స్ షాపులను పరీక్ష సమయంలో మూసి ఉంచేలా చూడాలన్నారు,పోలీస్ శాఖ అధికారులు సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి పటిష్ట బందొబస్తు ఏర్పాట్లు, ప్రశ్నా పత్రాలను పరీక్షా కేంద్రానికి చేర్చే సమయంలో బందొబస్తు ఏర్పాట్లను చూడాలని,పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి డిఆర్ఓ నాగేశ్వరరావు, ఆర్ఐఓ గురువయ్య శెట్టి, జడ్పీ సీఈవో నాసర రెడ్డి,డీఈఓ రంగారెడ్డి, అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ భాస్కర్, డివిఈఓ జమీర్ బాషా,డిఈసి మెంబర్స్ కె నాగభూషణ్ రెడ్డి,జి లాలెప్ప,ప్రబు,గోవిందరాజులు,సంబంధింత శాఖల అధికారులు పాల్గొన్నారు.









# పథకాల పేరుతో ప్రజలను దగా..

**(మొదటి పేజీ తరువాయి)** జగన్ తన కమిషన్ల కోసం గృహాలకు స్మార్ట్ మీటర్లను అమర్చే చర్యలు చేపట్టారని ప్రజలు వాటిని పగలగొట్టాలని టీడీపీ మీకు అండగా ఉంటుందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని వర్గాల వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.నిరుద్యోగ యువతకు పద్దతి ప్రకారం డీఎస్సీ ద్వారా 5 సంవత్సరాల్లో పోస్టులన్ని భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.అదే విధంగా ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు,మందుల కొరత ఉందని కాని జగన్ ఇంటింటికి డాక్టర్‌ను ఎలా పంపిస్తారని ఆయన ప్రశ్నించారు.ఎన్నికల ముందు పేదలకు సెంటు స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఆ స్థలాల్లో మీరే ఇళ్లు కట్టుకోవాలని అలా ఇళ్లు కట్టుకోకపోతే స్థలాలను వెనక్కు తీసుకుంటామని బెదిరిస్తున్నారని,పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ పేరుతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఇతర వర్గాలకు చెందిన వారి భూములను బలవంతంగా లాక్కొని వారికి రూ.800కోట్ల బకాయిలు ఇంత వరకు చెల్లించలేదన్నారు.ఇంటి పన్ను,చెత్త,మరుగుదొడ్డి పన్నులతోపాటు రేపోమాపో ఇంట్లో పెంచుకునే కుక్కల పై కూడా పన్నులు వేయడానికి ఈ ప్రభుత్వం సిద్దపడుతుందని,అలాగే రాబోయే రోజుల్లో ప్రజలు పీల్చుకునే గాలికి కూడా పన్ను వేస్తారని ఆయన ఎద్దేవా చేశారు.టీడీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన 100 సంక్షేమ పతకాలను రద్దు చేశారని,అన్న క్యాంటీన్‌ను,పండుగ కానుకలైన సంక్రాతి కానుక,రంజాన్ తోఫా,పెళ్లికానుక,చంద్రన్నబీమా,బెస్ట్ అవెలబుల్ స్కూల్,దాదాపుగా 6లక్షల పెన్షన్లు రద్దు చేశారని అలాగే రైతులకు ఇవ్వాల్సిన డ్రిప్ సబ్సీడీని రద్దు చేసిన ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానిదన్నారు.భారతదేశంలోనే 100 సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఏకైక ప్రభుత్వం వైసీపీదేనన్నారు.టీడీపీ ప్రభుత్వ హయాంలో ముస్లింలకు అందిస్తున్న దుల్హన్ పథకాన్ని ఈ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లిం మైనార్టీల కోసం మైనార్టీ బా ్యంకును ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.అదే విధంగా బీసీ,ఎస్సీ ,ఎస్టీ,మైనార్టీ,కాపు కార్పొరేషన్ల ద్వారా అనేక మంది పేద ప్రజలకు సబ్సిడీ ద్వారా రుణాలను మంజూరు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడికే దక్కిందన్నారు.నేడు రుణాలు ఇవ్వకపోగా కార్పొరేషన్లను కూడా రద్దు చేసిన ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.రైతులు పంట నష్టపోతే ధరల స్థిరీకరణ నిధి ద్వారా ఆదుకుంటామని చెప్పి ఇప్పుడు ఆ హామీని కూడా తుంగలో తొక్కారని అలాగే రైతుల మోటర్లకు మీటర్లు బిగిస్తున్నారన్నారు.జగన్ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోపే ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు దానిని అమలు చేయకుండా వారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు.అలాగే మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు అమలుకాని హామీ ఇచ్చారని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని మోసం చేశారన్నారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలవుతున్నా రాష్ట్రంలో అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు.ప్రతిఒక్క పేదవాడికి సంక్షేమ పథకాల పేరుతో మోసం చేస్తున్నారని సచివాలయాల వల్ల ఎవరికి ఉపయోగంలేదని ఆయన అన్నారు.గ్రామాల్లో ఎక్కడా కూడా బీటీరోడ్లు,సీసీ రోడ్లు వేయలేదన్నారు.ఈ ప్రభుత్వ పరిపాలనను ప్రజలందరికి తెలిసిపోయిందని టీడీపీకి బ్రహ్మరథం పడుతున్నారని,మన రాష్ట్రాభివృద్ధి అదికక నారా చంద్రబాబు నాయుడికే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నరన్నారు.అదే విధంగా ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా టీడీపీని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు.నారా లోకేశ్ బహిరంగ సభ ముగిసిన అనంతరం జీఎం టాకీస్ నుండి పట్టణం ప్రధాన కూడలి ఆస్తానం దగ్గర మైనార్టీ సోదరులతో సమావేశం నిర్వహించారు.అదే విధంగా పొట్టిశ్రీరాముల సర్కిల్ వద్ద ఎస్టీ సామాజిక వర్గీయులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.అవుకు మెట్ట వద్ద బుడగజంగాల వారితో,ఇల్లూరుకొత్తపేట గ్రామంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం అమడాల బ్రిడ్జి వద్ద విడిది కేంద్రం వద్దకు చేరుకుని పాదయాత్రను ముగించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్,రాయలసీమ సలాం,టంగుటూరు శీనయ్య,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్,టిప్‌టాప్ కలాం,మాజీ ఎంపిపి అంబాల రామకృష్ణారెడ్డి,టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖాసీంబాబు,నందవరం ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి,కైప రఘునాథరెడ్డి,కాపులపల్లె సర ్పంచ్ తులసిరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,సంగు శంకేశ్వరరెడ్డి,వెంకటాపురం అమర్‌నాథ్‌రెడ్డి,బత్తుల బాలిరెడ్డి,ఎర్రగుడి మౌలీశ్వరరెడ్డి,బొబ్బల మదనభూపాల్‌రెడ్డి,బొబ్బల రామమద్దిలేటిరెడ్డి,నుసి విష్ణువర్ధన్‌రెడ్డి,ఠాగూర్, లక్ష్మిరెడ్డి,కొంగణి శ్రీధర్,కొంగణి విజయ్,సుధాకర్,బొబ్బల మహేశ్వరరెడ్డి,గోపాల్,శ్రీను,మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి,గుళ్లదుర్తి హరి,అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు,బీసీ అభిమానులు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నంద్యాల టెక్కె, మే 20, ప్రభాతవార్త:** పాత్రికేయులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండీ.రఫీ డిమాండ్ చేశారు. కడప ఎంపి అవినాష్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో సీబీఐ విచారణకు హాజరు కాకుండా తిరిగి వెలుతుండగా వారిని అనుసరిస్తూ టీవీ ఛానల్ వాహనంపై రాళ్లతో దాడి చేసి అద్దాలు పగులగొట్టారని అలాగే అక్కడి దృశ్యాలను చిత్రీకరి స్తున్న పాత్రికేయుడిపై దాడి చేసి గాయపర్చడం జరిగిందన్నారు. ఇలాంటి దాడులు అప్రజాస్వామికమని, మీడియా స్వేచ్ఛను హరించే విధంగా ఉన్నాయని అన్నారు. దాడులకు పాల్పడిన అధికార పార్టీ ఎంపి అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించాలని కోరారు.

## అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు

**నంద్యాల క్రైం, మే 20, ప్రభాతవార్త:** అవినీతికి తావులేకుండా పలు సంక్షేమ పథకాలతో పాటు ప్రజా ప్రయోజనాల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం అమలుచేస్తుందని విశ్వసనీయతకు మారుపేరుగా పాలన సాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిది అని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శనివారం 15 వార్డులో 108వ రోజు గోపాల్‌నగర్ వార్డు ఇంచార్జీ సాయిరాంరెడ్డి లీగల్‌సెల్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి అధ్వర్యంలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా వార్డు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్లిన ఆయన ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తు ముందుకు సాగారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తు అందరి సంక్షేమ అభ్యున్నతికై వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి అభినందనీయం అన్నారు. సచివాలయ వాలంటీర్లను ప్రవేశపెట్టి ప్రభుత్వ పథకాలు ఇంటిముందుకే పంపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తక్షణ పరిష్కారమే గడప గడప మన ప్రభుత్వం అన్నారు. పథకాలు ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుతున్నాయా లేదా ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయం తెలుసుకుంటు ముందుకు సాగారు. ప్రజల సమస్యలకు తక్షణమే చర్యలు గైకొన్నారు. ఈకార్యక్రమంలో జమాల్ శ్రీను, సంపత్, షాకిర్, లక్ష్మీ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు శ్మశాన వాటికతో పోల్చడం దురంహకారానికి నిదర్శనం

**నంద్యాల క్రైం, మే 20, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్రజాస్వామిక, అహంకార పూర్తి వ్యాఖ్యలుచేస్తు పేద, బడుగు బలహీనవర్గాల వారి మనోభావాలు దెబ్బతీసేవిధంగా వ్యాఖ్యానించడం తగదని ఎంతో దారుణమని నంద్యాల మున్సిపల్ చైర్మన్‌మాబున్నిసా తీవ్రంగా ఖండించారు. శనివారం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను ఖండించారు. ఎమ్మెల్యే స్వగృహం నుండి శ్రీనివాసనగర్ సెంటర్ వైయస్ఆర్ సర్కిల్ వరకు ఎస్సీ, బిసి నాయకులతో కలిసి శ్రీనివాససెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విలేఖరుల ముందు వెల్లడించారు.అసమానత్వంతో సెంటు భూమి శ్మశానాలతో పోల్చడం దురదృష్టకరమన్నారు. పేదలకు ఇళ్ళస్థలాలు ఇస్తే సామాజిక అసమానత్వం వస్తుందని పేదలకు పంపిణి చేసే వాటిపై చంద్రబాబు మాట్లాడడం అహంకారానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సొంతింటి కళ నేరవేరుస్తు ఇళ్ళస్థలాల పంపిణి చేస్తున్నారన్నారు. చంద్రబాబు మాటలు కుల అహంకారం, పెత్తందారీ మనస్తత్వానికి ప్రతీక అన్నారు. చంద్రబాబులాంటి వారికి సెంటు భూమి సమాధి కట్టుకోవడానికి కూడ సరిపోకపోవచ్చు. పేదవాడు మాత్రం అదే సెంటు స్థలంలో ఇంద్రభవనం లాంటి ఇల్లు కట్టుకోవచ్చాన్నారు. వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాలను చూసి ఓర్వలేక కుతంత్రాలకు పాల్పడుతున్నారని వ్యాఖ్యానించారు. ఓటుబ్యాంకు కోసం రాజకీయాలుచేసిన చంద్రబాబు అధికారం చేపట్టిన తరువాత పేద ప్రజలను పట్టించుకునే కరువైందన్నారు.ఈకార్యక్రమంలో దృశ్యకళల డైరెక్టరు సునీత అమృత్‌రాజు, ఎపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, బెస్తసంఘం డైరెక్టరు చంద్రశేఖర్, వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ, అమృత్‌రాజు, కౌన్సిలర్ బాషా, జాకీర్‌బాష, పండు, నాయక్, మురళీ, తదితరులుపాల్గొన్నారు.

## ఉపాధి హామిలో పనిచేస్తున్న ఐదుగురు టెక్నికల్ అసిస్టెంట్‌లు బదిలీ

**ఉయ్యాలవాడ, మే 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో ఉపాధిహామిలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్‌లు 5 మందిని బదిలీచేస్తు ఏపిఓ రవిప్రకాష్ శనివారం తెలిపారు. ఈసందర ్భంగా ఉయ్యాలవాడలోని ఎంపిడిఓ కార్యాలయంలో వారిని పూలమాల శాలువాలతో సన్మానించారు. రేషనైలేజేషన్‌లో భాగంగా వీరిని వి నాగేంద్రారెడ్డి, కోనసీమ జిల్లాకు, ఎన్ ఓబుల్‌రెడ్డి కాకినాడ జిల్లాకు, ఎస్ కాలేష కర్నూలు జిల్లాకు, కంప్యూటర్ అపరేటర్ సుబ్రరాయుడు విజయనగరం జిల్లాకు, మధుసుదర్శన్‌రెడ్డి కంప్యూటర్ అపరేటర్ నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలానికి బదిలీచేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అబ్దుల్ రహీం, ఇఓపిఆర్‌డి వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3న అరుణాచలంకు ప్రత్యేక బస్సు

**నంద్యాల విద్య, మే 20, ప్రభాతవార్త:** నంద్యాల డిపో నుండి తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంకు జూన్ 3న ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ గంగాధర్‌రావు తెలిపారు. ప్రతి పౌర్ణమి రోజున నంద్యాల ఆర్టీసీ డిపో నుండి అరుణాచలంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడుపుతున్నామని జూన్ 3వ తేది ఉదయం 7గంటలకు నంద్యాల డిపో నుండి బయలుదేరుతుందని తెలిపారు. ఈ బస్సు కాణిపాకం మీదుగా అరుణాచలంకు చేరుకుని అక్కడ గిరి ప్రదక్షిణం, దర్శనం అనంతరం మరుసటి రోజు సాయంత్రం అరుణాచలంలో బయలు దేరి వేలూరుకు చేరుకుని అక్కడ స్వర్ణ దేవాలయం దర్శనం అనంతరం నంద్యాలకు చేరుకుటుందని తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులో టికెట్టు ధర రానుపోను చార్జీలు రూ.1730లుగా నిర్ణయించామని ప్రయాణీకులు టికెట్లను బస్‌స్టేషన్‌లో గాని, ఆన్‌లైనులో గాని రిజర్వేషన్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని ప్రయాణీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ఆర్టీసీ ఎప్పుడు ముందుంటుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎం కోరారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించండి ; ఎమ్మెల్యే

**- ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం**

**గడివేముల, మే20, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలో శనివారంనాడు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్నిశాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీడీఓ మండలంలోని అన్ని గ్రామాల సచివాలయాలకు వెళ్లి సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో ఫ్యామిలీ సాధికార సర్వేలో భాగంగా ఫ్యామిలీ మ్యాపింగ్ చేసి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. అలాగే రేషన్‌కార్డు స్ప్లిట్ చేయడానికి అవకాశం ఉందని తహసీల్దార్ శ్రీనివాసులను అవకాశం ఉన్న అభ్యర్థుల రేషన్‌కార్డులు స్ప్లిట్ చేసి వారికి కొత్త కార్డులు అందేలా చూడాలన్నారు. గడివేములలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం దగ్గరలో నూతన లేఅవుట్లను త్వరగా సిద్ధం చేయాలని, జూన్ 10లోగా గతంలో వైసీపీ ప్రభుత్వం మోడల్ స్కూల్ దగ్గరలో ఇచ్చిన ఇళ్ల స్థలాల పట్టాల లబ్ధిదారులకు నూతన ఇళ్ల పట్టాలను అందజేస్తామన్నారు. అలాగే అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించాలన్నారు. తిరుపాడు గ్రామంలో పేదలందరికీ ఉచితంగా ఇళ్ల స్థలాల పంపిణీ కోసం అనువైన స్థలాన్ని కేటాయించి అదే గ్రామంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన పేదవారికి నవరత్నాలు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్‌బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శివనాగమల్లేశ్వరప్ప, ఈఓపీఆర్‌డీ కాలిక్‌బాషా, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ పుల్లయ్య, కొరట మద్దినాగేశ్వరరెడ్డి, గడిగరేవుల సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ గోదా ప్రసాద్, వెంకటరమణయాదవ్, కో-ఆప్షన్ మెంబర్ హుసేన్‌బాషా, ఎంపీటీసీలు, సర్పంచులు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## గాలి, వాన భీభత్సం.... నేలవాలిన భారీ వృక్షాలు

**- తెగిపడిన విద్యుత్ వైర్లు... విద్యుత్ సరఫరాకు అంతరాయం**

గడివేముల, మే20, ప్రభాతవార్త ; గడివేములలో శనివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. గంటపాటు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి జనజీవనం అతలాకుతలం అయ్యింది. అకాల వర్షానికి మామిడి సాగు రైతులకు అపార నష్టాన్ని మిగిల్చింది. గాలివానతో కూడిన వర్షానికి గడివేములలో అక్కడక్కడ విద్యుత్ తీగలు తెగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఒక్కసారిగా చల్లని గాలులతో వర్షం కురవడంతో ఎండ వేడిమి నుంచి ప్రజలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టారు.

## నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం - రైతన్నకు అండ ప్రభుత్వం

**నంద్యాల, మే 20, ప్రభాతవార్త:** నకిలీ విత్తనాల విక్రయాన్ని అరికట్టె అంశాన్ని సీరియస్‌గా తీసుకొని ప్రత్యేక దాడులు నిర్వహించాలని రైతు నష్టపోతే సమాజానికి మంచిది కాదని నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ వ్యవసాయ అధికారులను అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని విసి కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టరుతో పాటు జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన వ్యవసాయ సలహామండలి సమావేశం జరిగింది. సమావేశంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, వ్యవసాయ అనుబంధ సంఘాల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువుల నియంత్రణను వ్యవసాయ అధికారులు సీరియస్‌గా తీసుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండా విత్తనాలు విక్రయిస్తు సంబంధిత దుకాణాలు సీజ్ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై కేసునమోదుచేయాలన్నారు. నకిలీ విత్తనాలపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అరికట్టేందుకు అధికారులు దాడులుచేయలన్నారు. ప్రతి రైతుభరోసా కేంద్రంలో 20 మెట్రిక్ టన్నుల ఎరువులు, విత్తనాలు, సాగుకు ముందే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం కిసాన్ కింద పెండింగ్‌లో ఉన్న అర్హత గల 29,764 మంది రైతుల ఈకెవైసీని త్వరగా పూర్తిచేయాలని కలెక్టరు అదేశించారు. వ్యవసాయ మండలి చైర్మన్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో పచ్చిరొట్టె విత్తనాలు అందుబాటులో ఉంచి పంట ఉత్పత్తులపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పత్తివిత్తనాలు, బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వైయస్ఆర్ పవుభీమా కింద పశువులు, మేకలు, గొర్రెలకు భీమా వర్తించే తరహాలోనే ఎద్దులకు కూడ వర్తించే విధంగా వచ్చేనెల నుంచి ప్రారంభిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ప్రీమియంలో 80 శాతం ప్రభుత్వం భరాయిస్తుండగా 20 శాతం లబ్దిదారుల వాటగా ఉంటుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సకాలంలో అన్ని బ్యాంకులు రుణాలు అందించేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని లీడ్ డిస్ట్రిక్‌మేనేజర్ సత్యనారాయణను సూచించారు. నంద్యాల ప్రాంతంలో 55 నర్సరీలు ఉన్నాయని నర్సరీల్లో నకిలీ విత్తనాల విక్రయ ప్రక్రియను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారులను అదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, ఇరిగేషన్, ఉద్యానశాఖ, పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ, ఏపీఎంఐపి, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రయోజనం లేని పదోన్నతులు ఎందుకు...ఎస్టీయూ

**నంద్యాల విద్య, మే 20, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులకు ప్రయోజనం లేని పదోన్నతులు ఎందుకని ఎస్టీయూ నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం ఎస్టీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు అజాంబేగ్ మాట్లాడుతూ గత జనవరిలో స్కూల్‌అసిస్టెంట్లుగా పదోన్నతుల కోసం కౌన్సిలింగ్ నిర్వహించి కోర్టులో కేసులు, ఆర్థికశాఖ ఆమోదం లేనందున ఉత్తర్వులు ఇవ్వకుండా సర్దుబాటు పేరుతో ఉత్తర్వులు ఇచ్చి ఇప్పుడు వీటిని రద్దు చేసి తిరిగి పదోన్నతులు చేపడుతామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పుడు జరిగే పదోన్నతులపై ఉపాధ్యాయులు ఎలా నమ్మకం ఉంచాలని ఇప్పటికైనా ప్రభుత్వం రూ.2500ల అలవెన్స్ కొనసాగిస్తూ, అవసరం లేని వారికి నాట్ విల్లింగ్‌కు అవకాశం కల్పించాలని కోరారు. అలాగే ప్రధానోపాధ్యాయుల పదోన్నతులతో ఏర్పడిన ఖాళీలను, ఇతర ఖాళీలను ఉద్యోగంలో చేరిన తేది ఆధారంగా క్రమబద్ధీకరణ చేస్తే అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఇంటర్ విద్యను ప్రారంభించడాన్ని ఎస్టీయూగా స్వాగతిస్తున్నామని అలాగే పదోన్నతుల విధివిధానాలను ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యంగా ఉండేలా చూడాలని అన్నారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి, రాష్ట్ర సహ అధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, కార్యాలయ ఇంచార్జి సుబ్బయ్య, సోషల్ మీడియా కన్వీనరు దేవేంద్రరెడ్డి, మహానంది, రుద్రవరం, బేతంచెర్ల బాధ్యులు సుబ్బయ్య, నాగేంద్రకుమార్, నాగేశ్వర నాయక్, ఎయిడెడ్ బాధ్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీయ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**నంద్యాల టెక్కె, మే 20, ప్రభాతవార్త:** 2023 విద్యాసంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ చూపిన పద్మశాలీయ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు నంద్యాల పద్మశాలీయ సేవా ట్రస్టు వ్యవస్థాపకులు పబ్బు తులసీకృష్ణ తెలిపారు. శనివారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కరపత్రాలను విడుదల చేసి వివరాలను వెల్లడించారు. 2023 సంవత్సరం విద్యాసంవత్సరంకుగాను పదో తరగతిలో 540మార్కులకు పైగా సాధించిన విద్యారులకు వెండి మోమెంటో, నోటు పుస్తకాలను అందజేస్తామని అన్నారు. అలాగే ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు వెండి మోమెంటో, నోట్ పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. అలాగే 2016 సం॥ నుండి వైద్య విద్యను అభ్యసిస్తూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు రూ.10వేలు అందజేస్తున్నామని ఈ ఏడాది కూడా ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. ఈఅవకాశాన్ని నంద్యాల పట్టణం, నియోజకవర్గ పరధిలోని 15కి.మీలలోపు పరిధిలో ఉన్న పద్మశాలీయ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలను ఈనెల 31లోగా బొల్లెద్దుల వీధిలోని ప్రియా మహేష్ టెక్స్‌టైల్ నందు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు గౌరవాధ్యక్షులు బాల వెంకటసుబ్బయ్య, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పబ్బు మహేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత ప్రశంసా పత్రాల అందజేత

**కల్లూరు, మే 20, ప్రభాతవార్త:** కర్నూలు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగర పాలక సంస్థ అధ్వర్యంలో శుభ్రతలో ప్రతిభ కనబరిచిన నగర పాలక ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రైవేట్ సంస్థ అధినేతలకు స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలో నగర పాలక సంస్థ కౌన్సిల్‌సమావేశ మందిరంలో శనివారం ప్రశంస పత్రాల పంపిణి కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే, టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు నగర ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌లు హాజరై వారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. ర్యాంక్ సాధించిన వారిలో కల్లూరి అర్బన్ పరిధిలోని 10వ వార్డు కార్పొరేటర్ విక్రమ్‌సింహారెడ్డి, 28వ వార్డు కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డిలు ఉన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు అన్నివిభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**గడివేముల, మే20, ప్రభాతవార్త ;** గడివేములలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలకు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశం కోసం ఆన్‌లైన్ ద్వారా ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో ఉచిత విద్య కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ శనివారంనాడు ప్రకటన ద్వారా తెలిపారు. ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని, ఈనెల 22 నుంచి జూన్ 7వ తేదీ వరకు ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ లకు రూ.200, ఎస్సీ ఎస్టీలకు రూ.150 దరఖాస్తు చేయడానికి రుసుము అని అన్నారు. ప్రవేశాలు పదో తరగతి మార్కుల మెరిట్ ద్వారా రిజర్వేషన్ రూల్స్ ప్రకారం ఇస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి 104 సిబ్బంది వినతిపత్రం సమర్పణ

**అవుకు,మే20,ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి 104సిబ్బంది వారి సమస్యల గురించి శనివారం వినతిపత్రం సమరి ్పంచారు.ఈ సందర్భంగా 104 ఉదో ్యగులు మాట్లాడుతూ ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు.అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి ముంగిటనే మెరుగైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 104 సేవలను 2008వ సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించడం జరిగిందని జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 104 ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పిస్తామని మరియు వేతనాలు పెంపును అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు గుర్తు చేశారు.104 ఉద్యోగులను కాంట్రాక్ట్ ఏపీసీఏఎస్‌లో నేరుగా అబ్జర్వ్ చేసి ఉద్యోగభద్రత కల్పించాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అనుప్రసాద్,భూపాల్‌రెడ్డి,ఇంద్రుడు,భాస్కర్,వరప్రసాద్,షేక్షావలి,దీవక్‌కుమార్ మరియు ఫిటేల్‌బాబు,104సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పనిసర్దుబాటులో న్యాయం చేయాలి

**నంద్యాల, మే 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని కోర్టు కేసులున్నప్పటికి గతంలో ఇచ్చిన ప్రమోషన్లు రద్దుచేయడం దారుణమని యూటిఎఫ్ నాయకులు ప్రసాద్, సుధాకర్‌లు డిమాండ్ చేశారు. శనివారం యూటిఎఫ్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ పని సర్దుబాటు విషయంలో ఉపాధ్యాయులకు తక్షణమే రూ.2500లు చెల్లించాలని వారందరికి పదోన్నతి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్లకు కోర్టు కేసులు అటంకం కాదా అని ప్రశ్నించారు 3,4,5 తరగతుల విలీనం మూలంగా హైస్కూల్స్‌లో స్కూల్ అసిసె ్టంటు పోస్టులు అవసరమయ్యాయని వాటిని వెంటనే భర్తీచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిఒ నం.117 కోర్టులో రద్దు అయితే అప్పుడు ఈ ప్రమోషన్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అధికారులు సుదీర్ఘంగా అలోచించి భద్రతతోకూడిన పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాకీర్ ఉశేన్, రాంమోహన్,బాలస్వామి,రామకృష్ణుడు, వెంకటేశ్వర్‌రెడ్డి, అరవింద్, మహమ్మద్ ఉశేన్, రామకృష్ణారెడ్డి, ఫిదా ఉశేన్, మధు, రవి, శ్రావన్‌కుమార్, రాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ యాత్రలో పాల్గొన్న జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి

**అవుకు,మే20,ప్రభాతవార్త:** అనంతపురం జిల్లాలోని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్రలో అవుకు మండల జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి శనివారం పాల్గొన్నారు.అవుకు మండల జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి బోడాయిపల్లి గ్రామంలో ఎమ్మెల్యేతో కలిసి పర్యటించారు.గ్రామంలోని వైసీపీ నాయకులు,ప్రజలు వారికి ఘనస్వాగతం పలికారు.అనంతరం జగనన్న ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ సచివాలయ,రైతు భరోసా కేంద్రాల పనితీరు గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా విక్రాంత్‌రెడ్డి,చల్లా చరణ్‌రెడ్డి,చల్లా చైతన్యరెడ్డిలు పాల్గొన్నారు.

## గృహనిర్మాణాలను వేగవంతం చేయండి -ఆర్డీవో

**చాగలమర్రి,మే20,ప్రభాతవార్త:** చాగలమర్రిలోని జగనన్న లేఔట్‌ల గృహ నిర్మాణాలు వేగవంతం చేసి త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేయాలని సిబ్బందికి నంద్యాల ఆర్డీవో శ్రీనివాస్ సూచించారు.శనివారం చాగలమర్రి పట్టణంలోని జగనన్న లేఔట్లను ఆయన పరిశీలించారు.కస్తూర్బా,కులూరు రస్తాలో గల లేఔట్లను పరిశీలించి మండల వ్యాప్తంగా ఎన్ని గృహాలు పూర్తయ్యాయని సంబంధిత సిబ్బందిని అడిగి ఆయన తెలుసుకున్నారు.మండల వ్యాప్తంగా 2072గృహాలు మంజూరు కాగా ఇప్పటి వరకు 352 గృహాలు పూర్తయ్యాయని మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ మాధవరావు,డీఈ నాగరాజు,ఎంపిడివో భాగ్యలక్ష్మి,భూ రీసర్వే పీడీ శ్రీనివాసరెడ్డి,హౌసింగ్ ఏఈ షఫివుల్లా,మండల సర్వేయర్ శేషారెడ్డి,వర్క్‌ఇన్‌స్పెక్టర్లు శివ,ఓబులేసు,సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

**ఆదోనిలీగల్, మే20, ప్రభాతవార్త ;** విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న భాష్యం స్కూలు గుర్తింపును రద్దు చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షాబీర్‌బాషా, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అఖండ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ముందస్తుగా అక్రమ అడ్మిషన్లు చేసి రంగురంగుల కలర్స్‌తో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకునేవిధంగా తప్పుడు ర్యాంకుల బ్యానర్స్ వేయడం చాలా దుర్మార్గమన్నారు. సీబీఎస్ సిలబస్ పేరు తోటి భాష్యం స్కూల్‌లో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఇంత అక్రాల జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి నిబంధనలు తుంగలోకి తొక్కుతున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు ప్రేమ్‌కుమార్, ప్రశాంత్, మంజు, మహేష్, హరి, ఏఐఎస్ఎఫ్ నాయకులు వీరేష్, ఉదయ్, రంగస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 22న "స్పందన" కార్యక్రమం

**కర్నూలు, మే 20, ప్రభాతవార్త :** ఈనెల 22 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో "స్పందన" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రకృతి వ్యవసాయంపై లక్ష్యాలు ఉండాలి - జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

**కర్నూలు, మే 20, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని పెంచేందుకు లక్ష్యాలు నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు..శనివారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు..సమావేశంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఎన్ని ఎకరాల్లో, ఏ ప్రాంతంలో, ఎంత మంది రైతులను ఈ ప్రాక్టీస్ లోకి తీసుకురావాలి అని లక్ష్యాలు నిర్దేశించుకుని, వాటిని సాధించాలని కలెక్టర్ ఆదేశించారు..లక్ష్యాలు నిర్దేశించుకోకపోతే ఫలితాలు సాధ్యం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు..మార్కెట్ ఉంది, 10 రూపాయలు ఎక్కువైనా తీసుకునే వారున్నారు, అందువల్ల జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని పెంచండి అని కలెక్టర్ సూచించారు. ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఉన్నవారికి అదనపు సబ్సిడీతో కలిగే ప్రయోజనాలను కరపత్రాలను రూపొందించి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.. అంగన్వాడీ సెంటర్లు, సంక్షేమ శాఖల వసతి గృహాలు, పాఠశాలల్లో ఖాళీ ప్రదేశాల్లో ప్రకృతి వ్యవసాయం విధానంలో కూరగాయలు, ఆకు కూరలు పండించేన్దుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఎమ్ఓయు చేసుకున్న కంపెనీలకు సంబంధించిన విత్తనాలను మాత్రమే తీసుకునే విధంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రచారం చేయాలని ఏపీ సీడ్స్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ డ్రిప్ కి సంబంధించి రైతులకు మెటీరియల్ ఇవ్వలేదని, త్వరితగతిన ఇవ్వాలని సూచించారు.. ఎపిఎమ్ఐపి పిడి ఉమా దేవి స్పందిస్తూ మార్చిలో డ్రిప్ కు సంబంధించిన శాంక్షన్లు ఇవ్వడం జరిగిందని, అందుకు సంబంధించిన మెటీరియల్ మార్చి చివరి నాటికి ఇస్తున్నామని వివరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి.ఎల్.వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ అధికారి డా.రామచంద్రయ్య, మార్కెటింగ్, ఉద్యాన, మార్క్ ఫెడ్ తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రెసిడెన్షియల్ పాఠశాలల పరీక్షలు

**కర్నూలు విద్య, మే 20, ప్రభాతవార్త:** రెసిడెన్షియల్ పాఠశాలల పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డిఇఓ రంగారెడ్డి తెలిపారు. ఉదయం రెసిడెన్షియల్ పాఠశాలలో 5వ తరగతి చేరాల్సిన విద్యార్థులకు పరీక్ష 10 గంటల నుంచి 12 గంటల వరకు జరిగింది. ఈపరీక్ష 33 కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు ఏపీ రెసిడెన్షియల్ కళాశాలలకు, డిగ్రీ కళాశాలలకు పరీక్షలు ప్రశాంతంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదు. ఈపరీక్షలు 75 శాతం మంది హాజరుకాక, రెసిడెన్షియల్ కళాశాలలకు జరిగిన పరీక్షలకు 80 శాతం మంది హాజరయినట్లు డిఇఓ తెలిపారు.

## నకిలి విత్తనాలను అరికట్టాలని సిపిఐ రైతు సంఘం ధర్నా

**వెల్దుర్తి,మే20,ప్రభాతవార్త :** నకిలీ,నాణ్యత లేని విత్తనాలను అరికట్టాలని సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ,రైతుసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మాధవక్రిష్ణ,బాలరాజులు అన్నారు.ఏపి రైతు సంఘం పిలుపుమేరకు మండల వ్యవసాయాధికారి కార్యాలయం ముందు శనివారం రైతుసంఘం నాయకులు,రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా టి.క్రిష్ణ మాట్లాడుతూ ఈ ఏడాది విత్తన దుకాణాలలో,గ్రామాల్లోని కొందరి వద్ద లూజుగా రైతులు పత్తివిత్తనాలు కొనుగోలు చేసుకొని సాగుచేయగా వారికి నష్టం వాటిల్లిందన్నారు.నష్టపోయిన రైతాంగానికి ఏ కంపెనీ నష్టపరిహారం చెల్లించలేదన్నారు.మండలంలోని ప్రతి గ్రామంలో ఇప్పగికి నకిలి పత్తివిత్తనాలు ప్యాకెట్లు,లూజుగా అమ్ముతున్నారన్నారు.సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని రైతులను కాపాడాలన్నారు.అనంతరం ఏఇఓ విలసితకు వారు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ,రైతుసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మాధవక్రిష్ణ,బాలరాజులుసిపిఐ,రైతు సంఘం నాయకులు చిన్నమాదులు,యల్లప్ప,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై హౌసింగ్ డే

**జూపాడు బంగ్లా, మే 20 ప్రభాతవార్త :** నవరత్నాలు పేదలందరికి ఇళ్లు పథకంలో గృహ నిర్మాణాల లక్ష్యాలను చేరుకునేందుకు ప్రతి శనివారం మండల స్థాయి అధికారుల బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక హౌసింగ్ డే నిర్వహిస్తున్నారు. రెవెన్యూ,పంచాయితీ రాజ్,హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల బృందం శనివారం జూపాడుబంగ్లాలోని జగనన్న కాలనీలోని గృహ నిర్మాణాలను పరిశీలించింది..ఈ సందర్భంగా తహాశీల్దార్ పుల్లయ్య యాదవ్, ఎంపిడిఓ మంజూలా వాణిలు మాట్లాడుతూ ప్రతి శనివారం మండలంలో వున్న రెండు లేఅవుట్‌లను సందర్శించడం జరుగుతుందని, ఇళ్ల నిర్మాణా పనుల పురోగతి, మౌలిక వసతులపై పర్యవేక్షించి లబ్ధిదారులకు అవసరమైన సేవలందించడం జరుగుతుందన్నారు. గృహనిర్మాణ పనులు, బిల్లుల చెల్లింపు, మౌలిక వసతుల కల్పనలో వున్న ఇబ్బందులను లబ్ధిదారులను అడిగి వారు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి మణిమంజరి,హౌసింగ్ ఏఈ శ్రీనాథ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్ర, సచివాలయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## లివర్ క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం అందించిన జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు

**మిడుతూరు, మే20, ప్రభాతవార్త ;** జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా శనివారం మిడుతూరులోని జూనియర్ ఎన్టీఆర్ సేవాసమితి వారు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న శ్రీకాంత్‌కు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు రూ.52 వేలు వసూలు చేసి ఆర్థిక సాయంగా అందజేశారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పలు సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండలాధ్యక్షుడు ఎం.ఎం.బాషా, జిల్లా అధ్యక్షుడు చౌదరి, నందికొట్కూరు అధ్యక్షులు అబ్దుల్లా, ఖాజా, లడ్డూ, మన్సూర్, హుసేన్, వైస్ ప్రెసిడెంట్ మద్దూరు బజ్జి, మధు, లక్ష్మయ్య, అబ్బాస్, ఎం.దాస్ తదితరులు పాల్గొన్నారు.

